# ఆదేశాలు బేఖాతరు..

## మళ్లీ ఇటుకబట్టీకి నల్లరేగడి!

### అధికారుల హెచ్చరికల తర్వాతా కొనసాగిన మట్టి రవాణా

### చెన్నారావుపేటలో చర్చనీయాంశంగా మారిన వ్యవహారం





**నర్సంపేట,/ జూన్ 5 (జర్నలిస్ట్ వార్త):**
చెన్నారావుపేట మండలంలోని కోపాకుల చెరువు నుంచి వెలికితీసిన నల్లరేగడి మట్టి తరలింపు వ్యవహారం మరోసారి వివాదానికి దారితీసింది. రైతుల వ్యవసాయ భూముల అభివృద్ధికి వినియోగించాల్సిన మట్టిని ఇటుకబట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఇటీవల అధికారులు జోక్యం చేసుకుని రవాణాను నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ, శనివారం మళ్లీ మట్టి తరలింపు జరగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ అంశంపై గత కొద్దిరోజులుగా స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది. వరుస ఫిర్యాదులు, వార్తా కథనాల నేపథ్యంలో మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, మట్టిని ఇటుకబట్టీలకు తరలించవద్దని సంబంధిత వ్యక్తులను హెచ్చరించినట్లు సమాచారం. ఎంపీడీవో, పంచాయతీ అధికారులు, ఇరిగేషన్ శాఖ సిబ్బంది తదితరులు పరిస్థితిని పరిశీలించి తగు సూచనలు చేసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు.
అయితే శనివారం ఉదయం ట్రాక్టర్ ద్వారా నల్లరేగడి మట్టిని తరలించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల ఆదేశాల అనంతరం కూడా మట్టి రవాణా


జర్నలిస్ట్ వార్త
www.journalistvaartha.com
06 Jun 2026 - Page 3

3 | జర్నలిస్ట్ వార్త

వార్తలతో కదిలిన యంత్రాంగం

ఇటుక బట్టీలకు మట్టి తరలింపుపై అధికారుల ఆంక్షలు



ఉపాధి మట్టిపై అధికారుల మౌనం!

నర్సంపేట/జూన్ 5 (జర్నలిస్ట్ వార్త)
చెన్నారావుపేట మండలంలోని కోపాకుల చెరువు నుంచి ఉపాధి హామీ పనుల కింద తవ్విన రాగడి మట్టిని రైతుల పొలాలకు తరలించాల్సి ఉండగా, కొందరు వ్యక్తులు ఇటుక బట్టీలకు మళ్లిస్తున్నారనే కథనం వెలువడిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజాధనంతో చేపడుతున్న పనుల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు రావడంతో అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన అధికారులు చెరువు నుంచి తీసే మట్టి రైతుల పొలాలకు మాత్రమే చేరేలా కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఇటుక బట్టీలకు మట్టి తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు సమాచారం. ట్రాక్టర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రైతుల పొలాలకు నేరుగా మట్టి తరలించేలా చర్యలు చేపట్టారు. ఉపాధి హామీ పథకం లక్ష్యాలకు విరుద్ధంగా ప్రజా వనరులను వ్యక్తిగత లాభాలకు వినియోగిస్తే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది. గతంలో జరిగిన మట్టి తరలింపులపై కూడా ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఎంపీడీవో ఆదేశాల మేరకు క్లస్టర్ టీఏ సుధాకర్, ఈసీ కిషోర్, కార్యదర్శి సుప్రజ, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, కారోబార్ సురేష్ తదితరులు పనులను పర్యవేక్షించారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా నిరంతర పర్యవేక్షణ అవసరమని రైతులు కోరుతున్నారు. అధికారులు ప్రస్తుతం స్పందించినా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

కొనసాగడంపై గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత శాఖలు స్పష్టత ఇవ్వాలని, మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా? లేదా? అనే అంశాన్ని బహిర్గతం చేయాలని కోరుతున్నారు.
ప్రజా వనరుల వినియోగం, చెరువు పరిరక్షణ, రైతుల ప్రయోజనాలకు సంబంధించిన అంశం కావడంతో జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# ధర్మసాగర్ తహసీల్దార్‌గా ఇస్లావత్ భవ్‌సింగ్ బాధ్యతల స్వీకరణ




**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, జూన్ 7 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న సదానందం బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన ఇస్లావత్ భవ్‌సింగ్ శనివారం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది నూతన తహసీల్దార్‌కు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ వ్యవహారాలు, పెండింగ్ దరఖాస్తులు, ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని భవ్‌సింగ్ తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.
నూతన తహసీల్దార్ పదవీకాలంలో ధర్మసాగర్ మండల ప్రజలకు మరింత మెరుగైన రెవెన్యూ సేవలు అందాలని కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



**కల్లూరు/, జూన్ 6 (జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్ విద్యార్థులకు పుస్తకాలు అందజేసి విద్యా సంవత్సరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన పథకం తదితర సౌకర్యాలను అందిస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకుని విద్యలో ప్రతిభ కనబరచాలని కోరారు. నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వ కళాశాలల్లో అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. కోట రాంబాబు జన్మదిన వేడుకలు



**మధిర,/ జూన్ 6 (జర్నలిస్ట్ వార్త):** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వైద్యులు డా. కోట రాంబాబు జన్మదిన వేడుకలు శుక్రవారం మధిర పట్టణంలోని కేవీఆర్ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై డా. రాంబాబుకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజాసేవతో పాటు వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న డా. కోట రాంబాబు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత అందరి బాధ్యత

### షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలి: పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ -పెద్దపెండ్యాల గ్రామసభలో అవగాహన





**ధర్మసాగర్/హన్మకొండ బ్యూరో, జూన్ 6 (జర్నలిస్ట్ వార్త):** మహిళల భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి షీ టీమ్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకుని మహిళలు తమ భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధారా కవిత, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, ధర్మసాగర్ సీఐ కే. శ్రీధర్ రావు, షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ సుజాత, ఎస్ఐ ఎస్.కె. జానీ పాషా, మండల వ్యవసాయ అధికారి, ఎంపీడీవో, అనిల్ పెద్దపెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామసభలతో ప్రజా సమస్యలకు పరిష్కారం

### గ్రామ అభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ ఉమాదేవి -గొల్లగూడెంలో ప్రజాపాలన గ్రామసభ

**తల్లాడ, /జూన్ 6(జర్నలిస్ట్ వార్త):**
గ్రామాల సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు ప్రజాపాలనకు అద్దం పడుతున్నాయని తల్లాడ ఎంపీడీవో శ్రీధర్‌రాజు అన్నారు. మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
ప్రభుత్వం నిర్దేశించిన ఏడు కీలక అంశాలపై గ్రామస్థులతో ప్రత్యక్షంగా చర్చించి వారి సమస్యలు, సూచనలు, అవసరాలను తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం, వన సంరక్షణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరదలు మరియు విపత్తుల నిర్వహణ వంటి అంశాలపై




ప్రజలకు అవగాహన కల్పించారు.
గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపడతామని, ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు సాధించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి గ్రామసభను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ముందున్న ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగలక్ష్మి, మండల ఆర్ఐ, డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఏపీఎంఓ రవికుమార్, మండల ఈఓ, బీసీ సెల్ అధ్యక్షుడు కోడూరు వీర కృష్ణ, గ్రామ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలు, యూరియా వినియోగంపై రైతులకు అవగాహన.

### మండల వ్యవసాయ అధికారి కే.రాజు




**బయ్యారం/,జూన్ 6.(జర్నలిస్ట్ వార్త)** బయ్యారం మండలంలోని జగ్గుతండ గ్రామపంచాయతీ,నామాలపాడు గ్రామపంచాయతీలలో నిర్వహించిన గ్రామసభల్లో మండల వ్యవసాయ అధికారి కే.రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, గ్రామస్తులకు పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలు,పంటల వైవిధ్యీకరణ యొక్క ప్రాముఖ్యత, యూరియా ఎరువుల వినియోగాన్ని తగ్గించి సమతుల్య పోషక నిర్వహణ పాటించాల్సిన అవసరం గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని వివరించారు.రైతులు పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం,ఇతర ప్రయోజనకర అవసరాలకు వినియోగించాలని సూచించారు. అలాగే, మార్కెట్ పరిస్థితులు,వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామపంచాయతీల సర్పంచ్‌లు పాల్గొని రైతులకు అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

